గణతంత్ర వేడుకలు


మహబూబాబాద్: జెండా ఎగురవేస్తున్న అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో


నెహ్రూసెంటర్: ఆర్టీసీ డిపోలో జెండా ఎగురవేస్తున్న డీఎం శివప్రసాద్


మహబూబాబాద్: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, మున్సిపల్ కమిషనర్, చైర్మన్


మహబూబాబాద్: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తస్లీమా


మహబూబాబాద్: బీఆర్ఎస్ కార్యాలయంలో..

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గ్రామపంచాయతీల్లో జాతీయ జెండా ఎగురవేసి, జెండావందనం చేశారు.
– సాక్షి నెట్‌వర్క్


మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో..


తొర్రూరు రూరల్: గుర్తూరు మోడల్ స్కూల్‌లో..


డోర్నకల్ మున్సిపాలిటీ కార్యాలయంలో..


కొత్తగూడలో..


కేసముద్రం: తహసీల్దార్ కార్యాలయంలో..


బయ్యారం: తహసీల్దార్ కార్యాలయంలో..


మహబూబాబాద్ రూరల్: మదర్సాలో..



కురవి: రైతు వేదికలో..


తొర్రూరు: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జడ్జి సరిత


గార్ల: తహసీల్దార్ కార్యాలయంలో..


పెద్దవంగర తహసీల్దార్ కార్యాలయంలో..


మరిపెడ రూరల్: అజ్మీరాతండాలో..


గంగారంలో..


దంతాలపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..


చిన్నగూడూరు పోలీస్‌స్టేషన్‌లో..


నర్సింహులపేట: తహసీల్దార్ కార్యాలయంలో..


గూడూరు మండల పరిషత్‌లో..


నెల్లికుదురు: ఎంపీడీఓ కార్యాలయంలో..

క్లుప్తంగా

వైభవంగా సీతారాముల కల్యాణం



మహబూబాబాద్ రూరల్: భగవాన్ శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పీఎస్‌ఆర్ గార్డెన్‌లో అంగరంగ వైభవంగా దేవతామూర్తుల కల్యాణాలు ప్రారంభమయ్యాయి. సెక్రటరీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో వేద పండితులు మొదటి రోజు శుక్రవారం శ్రీసీతారాముల కల్యాణాన్ని సుబ్రహ్మణ్య శర్మ, మైలవరపు శ్రీమన్నారాయణ శర్మ, పరాంకుశం ఆచార్యులు, శ్రేష్ట చంద్రశేఖర్, జి.గౌరీనాథ శాస్త్రి నిర్వహించారు.

భూపాలపల్లి టు తిరుపతి

నెల్లికుదురు/దంతాలపల్లి: భూపాలపల్లి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు 700 వందల కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. పాదయాత్రలో భాగంగా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం ముత్యాలమ్మతల్లి ఆలయంలో ప్రముఖవ్యాపార వేత్త వద్దిరాజు కిషన్ స్థానిక నాయకులతో కలసి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వంచారు. అనంతరం నెల్లికుదురు నుంచి దంతాలపల్లి మీదుగా పాదయాత్రగా తరలివెళ్లారు. ఆమెతో పాటు పాదయాత్రలో పాల్గొన్న వారు శంకర్, రమేష్, ప్రేమ్, అరవింద్, తిరుపతి పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

మరిపెడ రూరల్: ఉద్యోగ రిత్యా ద్విచక్రవాహనంపై విధులకు హాజరుకావడానికి వెళ్తున్న తన భర్త రోడ్డు ప్రమాదానికి కారణమైన స్కూల్‌బస్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడి భార్య రమాదేవి శుక్రవారం మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితుడి భార్య పోలెపంగు రమాదేవి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన పోలెపంగు శ్రీనివాసరావు మరిపెడ మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా ఈనెల 23న తన ద్విచక్రవాహనంపై మరిపెడకు వస్తుండగా మండలానికి చెందిన మాంటిస్సోరీ స్కూల్ బస్ బైక్‌ను ఢీ కొట్టింది. శ్రీనివాసరావుకు తలకు, చేయికి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీనివాసరావు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఆధ్యాత్మిక భావన పెరగాలి




మరిపెడ రూరల్: ప్రతి ఒక్కరిలో భక్తి, ఆధ్మాత్మిక భావన పెరగాలని హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాసరావు అన్నారు. మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో మత్స్యసహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన పెద్దమ్మ ఆలయాన్ని హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దమ ఆలయ నిర్మాణానికి రూ.1,0116 విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీనివాసరావుతో పాట సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గండి మహేష్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రఘురాములు, వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

బయ్యారం: మాదిగలకు రాజకీయ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ ఈనెల 29న హైదరాబాద్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దండోరా ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్ర ఎల్లయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గంధంపల్లి-కొత్తపేటలో శుక్రవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు బాలరాజు, ఉపేందర్, రవి, సురేష్, వెంకన్న, గోపి, దుర్గారావు, సంపత్, వెంకటేశ్వర్లు, నరేష్ పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా..



డోర్నకల్: స్థానిక జెడ్పీ స్కూల్ రోడ్డులోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం గణతంత్ర వేడుకల్లో ఆకట్టుకున్నారు. స్కూల్ యూనిఫాం, టై, బెల్టు, షూస్, స్వెటర్ ధరించిన విద్యార్థులు వేడుకల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.

దాతల సాయం

కొత్తగూడ: ఇటీవల అగ్ని ప్రమాదలలో సర్వం కోల్పోయిన కిష్టాపురం గ్రామస్తుడు బంగారి సమ్మయ్య కుటుంబానికి జవహర్‌లాల్ నెహ్రూ యువజన సంఘం ఆధ్వర్యంలో దాతలు అందించిన పలు వస్తువులు, నిత్యావసర సరుకులను సర్పంచ్ మల్లెల రణధీర్ అందచేశారు. కార్యక్రమంలో పూల యాదగిరి, మల్లెల రాము, వెలుదండి వేణు, గుమ్మడి సమ్మయ్య, రాజం సారంగం, గట్టయ్య పాల్గొన్నారు.

ప్రజలందరికీ అందుబాటులో ఉంటా..

పెద్దవంగర: ప్రజలందరికీ అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి పలు గ్రామాల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. తొర్రూరు మండలంలోని గుర్తూరులో తమ చారిటబుల్ ట్రస్టు ద్వారా 74 ఎకరాల్లో అన్ని వసతులతో కూడిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పార్లమెంటు, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ విజయ్‌పాల్ రెడ్డి, మాజీ జెడ్పీఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు, దుంపల కుమారస్వామి, పాడిశెట్టి సైదులు, ముత్యాల పూర్ణచందర్, తోటకూర శ్రీనివాస్, రంగు మురళీగౌడ్, అనపురం శ్రీనివాస్, సీతారాం నాయక్, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, మహిళా మండల అధ్యక్షురాలు దేవేంద్ర, రంగు అశోక్, మహేష్ పాల్గొన్నారు.


పెద్దవంగర: మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నిత్యావసరాల పంపిణీ

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద ప్రజలను ఆదుకునేందుకు ముందుకు రావాలని యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి కోరారు. మండలంలోని కర్కాల గ్రామానికి చెందిన నిరుపేదలైనా చిదిరాల సోమలక్ష్మి, కమలమ్మ కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులను అందించి ఆదుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

నెహ్రూసెంటర్: రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో ×రాజ్యాంగం ఎదురవుతున్న సవాళ్లు₹ శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో పౌరులందరికీ సనన జీవనోపాధి కల్పించాలని, స్త్రీపురుషులకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 14 ఏళ్ల నిండిన పిల్లలందరికీ ఉచిత నిర్బంద విద్యను అందించే బాధ్యతను అమలు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు ప్రైవేట్ రంగంలో, రాజకీయ, సామాజిక రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. సమావేశంలో అలువాల ఆనంద్, చేపూరి గణేష్, మందుల మహేందర్, లంక రమేష్, నాగరాజు, మోహన్, నరేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దుడ్డెల రామ్మూర్తి

జాతీయ జెండాను అవమానించడం సరికాదు

తొర్రూరు: గణతంత్ర వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు జాతీయ పతాకాన్ని అవమానించడం సరికాదని జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మట్లాడారు. స్థానిక 100 ఫీట్ల ఎత్తు జాతీయ జెండా ప్రాంగణంలో నిర్వాహకులు జెండా ఆవిష్కరిస్తున్న తరుణంలో కాంగ్రెస్ నాయకులు జెండాను లాగి విధ్వంసం సృష్టించడం దారుణమన్నారు. సమావేశంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, నాయకులు శ్రీనివాసరావు, శంకర్, కాలునాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సంక్షిప్త సమాచారం

ఆడపిల్లలు అన్నిరంగాల్లో రాణించాలి

మహబూబాబాద్ అర్బన్: ఆడపిల్లలు అన్నిరంగాల్లో రాణించాలని దళిత హిందూ పరిషత్ (డీహెచ్‌పీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి లింగల సుగుణ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీహెచ్‌పీఎస్ కార్యాలయంలో శుక్రవారం చదువుకునే పేద విద్యార్థినులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుళ్ళ లక్ష్మి, మహిళలు పూజిత, విష్ణుప్రియ, రమ్య పాల్గొన్నారు.

వృద్ధులకు సన్మానం



కేసముద్రం: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేసముద్రంవిలేజ్‌లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ముదిరెడ్డి వెంకట్‌రెడ్డి శుక్రవారం పలువురు వృద్ధులను సన్మానించి, చేతికర్రలను అందజేశాడు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ముదిరెడ్డి రఘోత్తమ్‌రెడ్డి, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, పోలెపల్లి చెన్నారెడ్డి, బుచ్చిరెడ్డి, నారాయణరెడ్డి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

బాడీ ఫ్రీజర్ అందజేత

నెల్లికుదురు: మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి ఎన్‌జీఎఫ్ బీకేపల్లి సహకారంతో నెల్లికుదురు మండల లయన్స్ క్లబ్ వారు డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను అందించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లింగమూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపాడు.

మెగాస్టార్ అభిమానుల సంబురాలు

మహబూబాబాద్ అర్బన్: కేంద్ర ప్రభుత్వం మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషన్ పురస్కారం ప్రకటిచడంపై జిల్లా కేంద్రంలోని శుక్రవారం మెగాస్టార్ అభిమానులు కేక్ కట్ చేసి సంబురాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మెగాస్టార్ అభిమానులు జిల్లా నాయకులు మునీర్, దాసరి రాజీష్, మోదుగు కాటయ్య, బోనగిరి శేఖర్, గాండ్ల రాము, వేర్పుల అనిల్ కుమార్, సంద వెంకన్న, వివేక్, ప్రవీణ్, సందీప్ పాల్గొన్నారు.

సన్మానం

కురవి: సీరోలు మండలం చింతపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గాన్ని మండల పరిషత్ వైస్ చైర్మన్ దొంగలి నర్సయ్య శుక్రవారం ఘనంగా సత్కరించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యుల పదవీకాలం ఈనెలతో ముగియనుండడం సత్కరించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లు యశశ్విని, ఉపసర్పంచ్ జెరిపోతుల రంగన్నగౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నేడు చెకుముకి టాలెంట్ టెస్ట్

గార్ల: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8,9,10 తరగతుల విద్యార్థులకు గార్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నేడు ఉదయం 10 గంటలకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు మాచర్ల సుందర్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

యూరియా కోసం రైతుల ధర్నా

కురవి: సీరోలు మండలం కాంపల్లి గ్రామంలో రైతులు యూరియా కోసం కాంపల్లి రైతు సహకార సంఘం కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. యూరియా కావాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న సొసైటీ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు గంద్రాతి మల్లయ్య, పులుసాని వెంకట్‌రెడ్డి, మల్లు వెంకటేశ్వర్లు, రాజశేఖర్‌రెడ్డి, బానోత్ శంకర్, పెద్ది మల్లయ్య, కొత్తకొండ అనిల్, కొప్పుల మల్లయ్య, ముదిరెడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

దంతాలపల్లి: మండలకేంద్రంలో గల పెద్ద చెర్వులో అక్రమంగా మట్టితవ్వకాలు ఎలాంటి అనుమతులు లేకుండా జోరుగా సాగుతున్నాయి. ఈవిషయం స్థానికులు తహసీల్దార్ కార్యాలయంలో తెలపగా పోలీసులు సహాయంతో మట్టి తవ్వకాలు ఆపినట్లు తహసీల్దార్ శ్రీనువాసరావు శుక్రవారం తెలిపారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

గ్రామసభలు

దంతాలపల్లి: మండలంలో గున్నెపల్లి, రేపోని, బీరిశెట్టిగూడెం, రామవరం, దాట్ల గ్రామాలలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గండివెంకటనారాయణ, నెహ్రూ, నాగిరెడ్డి శైలజ, సారంగపాణి, కొమ్మినేని రవీందర్, డీఆర్‌పీలు సౌజన్య, కృష్ణవేణి, సురేష్ పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

మరిపెడ రూరల్: మండలంలోని గుండెపుడి గ్రామ యువకులకు కబడ్డీ పోటీలను శుక్రవారం నిర్వహించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు కందాల రమేష్, మధుసూదన్, షేక్ షరీఫ్, రాజశేఖర్, మహేష్, రామ్మూర్తి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సంధల్ మహోత్సవం

డోర్నకల్: డోర్నకల్ శివారు జాన్‌పాడ్ షహీద్ దర్గాలో శుక్రవారం సంధల్ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉత్సవంలో భాగంగా భక్తులు ఛాదర్, పూలహారాలతో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ ఎండి పర్వీన్‌సుల్తానా, సలీం, ఎండి సుల్తాన్ పాల్గొన్నారు.

సంబురాలు

నెహ్రూసెంటర్: తెలంగాణ ఉద్యమ సారథి, ప్రశ్నించే గొంతుక ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంపై ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం డిపో ఆవరణలో బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాబి లక్ష్మయ్య, మల్లయ్య, చంద్యానాయక్, బీరవెల్లి రవీందర్‌రెడ్డి, చిర్ర వెంకటేశ్వర్లు, సమ్మయ్య, నర్సయ్య, నబి, ఆకుల వెంకటేశ్వర్లు, సత్తార్ పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర చట్టం చేయాలి



నెహ్రూసెంటర్: రైతులు ఆరుగాలం పండించిన పంటల కొనుగోలుకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ట్రాక్టర్, మోటారు వాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు చిన్న చంద్రన్న, జడ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వెంకన్న, వీరయ్య, సక్రు, కార్మిక సంఘాల నాయకులు అజయ్‌సారథి, ఆకుల రాజు, ఎస్‌కె మధార్, హెచ్ లింగన్న, కొత్తపల్లి రవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


సైదులు (ఫైల్)

మహబూబాబాద్ రూరల్: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన సంఘటన మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కంబాలపల్లి గ్రామానికి చెందిన పుణ్యపుర్తి వీరమల్లు జమాండ్లపల్లి గ్రామ శివారులోగల అటవీ శాఖ అర్బన్ పార్కులో వాచరుగా పనిచేస్తున్నాడు. పని ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్నాడు. గూడూరు మండలంలోని బొద్దుగొండ గ్రామానికి చెందిన పేరం సైదులు (24) తన ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్ వైపునకు వెళ్తున్నాడు. అతడి వాహనం వేగంగా రావటాన్ని గమనించిన వీరమల్లు అక్కడే ఆగి ఉండగా సైదులు వాహనం వచ్చి ఢీకొట్టింది. ఈప్రమాదంలో యువకుడు అక్కడిక్కడే మృతిచెందగా వృద్ధుడికి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. సైదులు మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పోస్టుమార్టంగదికి తరలించారు. వీరమల్లు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.